www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 11 ఏప్రిల్ 2023
5
వైఎస్ఆర్

అవినీతిపై సమగ్ర విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరపాలక సంస్థలో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందని, దీని మీద సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం నగర కార్యదర్శి రామమోహన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నగరపాలక సంస్థలో అవినీతి కేవలం క్లాప్ చెత్తబుట్టల వరకే పరిమితం కాలేదని, అన్ని విభాగాల్లో పెద్దఎత్తున ఉందన్నారు. తెలిపారు. టౌన్ ప్లానింగ్ అధికారి నాగేంద్ర అవినీతికి అడ్డు అదుపు లేకుండా పోతోందని పేర్కొన్నారు. మేయర్ బినామీగా వ్యవహరిన్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారని తెలిపారు. నగర ప్రజానీకం తమ పౌర సేవల కోసం అధికారికంగా చేసే చెల్లింపుల కంటే అనధికారికంగా ప్రజల నుంచి గుంజడం బాగా ఎక్కువైపోయిందని పేర్కొన్నారు. నగరానికి ఐఎఎస్ అధికారి కమిషనర్ గా వచ్చినా అవినీతిని అరికట్టే ప్రయత్నం చేయకపోవడం విడ్డూరంగా ఉందని తెలిపారు. అవినీతిని అరికట్టకపోతే సిపిఎం అధ్వర్యంలో పోరాటం చేస్తామని పేర్కొన్నారు.

వంటింట్లో గ్యాస్ సెగలు

బిజెపి సర్కార్ ఎనిమిదేళ్ల పాలనలో
రూ.800 బాదుడు
16 దఫాలుగా రూ.25 నుంచి రూ.100 పెంపు
జిల్లాపై రూ.64 కోట్లకుపైగా భారం

కేంద్రంలోని బిజెపి సర్కారు వంటింటి మహిళల మనీ ప్యాకెట్లకు చిల్లు పెడుతోంది. 2014 నుంచి నేటి వరకు ఎనిమిదేళ్ల వ్యవధిలో సుమారు 16 నుంచి 23 దఫాలకుపైగా గ్యాస్ ధరలను పెంపు రూపంలో కాజేసింది. 2014 యుపిఎ హయాంలో గ్యాస్ సిలిండర్ రూ.400 ఉండగా, కేంద్రంలోని బిజెపి సర్కారు హయాంలో ఎనిమిదేళ్లలో రూ.800 పెంచేసింది. గ్యాస్ సిలిండర్ ధర రూ.1200 చేరుకుంది. ఉమ్మడి కడప జిల్లాపై దఫాకు సుమారు రూ.4 కోట్ల చొప్పున ఎనిమిదేళ్లకు రూ.64 కోట్లకు పైగా భారపడింది. గ్రామీణ మహిళలు గ్యాస్‌ను వదిలి కట్టెల పొయ్యికి మారుతున్నారు. దేశంలో కీలక రాష్ట్రాల్లో ఎన్నికలు ఉంటే గ్యాస్ ధరల పెంపు జోలికి వెళ్లదు. సమీప భవిష్యత్‌లో ఎన్నికలు లేకపోతే గ్యాస్ ధరల పెంపునకు అడ్డూ అదుపు లేకుండా పోతుండడం ఆందోళన కలిగిస్తోంది. ఇటువంటి ప్రజావ్యతిరేక వినాశకర విధానాలను తిప్పికొట్టాలంటూ ఈ నెల 14 నుంచి 30వ తేదీ వరకు మోడీని గద్దె దింపండి.. దేశాన్ని కాపాడండి అనే నినాదంతో వామపక్షాలు చేపట్టిన ప్రచార భేరీని ఆదరించి ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాలను ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఉమ్మడి కడప జిల్లాలో 8,12,013 గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. జిల్లాలోని మూడు గ్యాస్ ఏజెన్సీలు నెలకు 8 లక్షల సిలిండర్లను సరఫరా చేస్తున్నట్లు అంచనా. ఇండేన్ ఏజెన్సీ నాలుగు లక్షలు, హెచ్‌పిసిఎల్ 2.64 లక్షలు, బిపిసిఎల్ 1.26 లక్షల సిలిండర్లను సరఫరా చేస్తున్నాయి. రోజుకు సగటున 28 వేల సిలిండర్ల చొప్పున నెలకు ఎనిమిది లక్షల సిలిండర్లు వినియోగమవుతున్నట్లు తెలుస్తోంది. 2014 యుపిఎ హయాంలో సిలిండర్ రూ.400 లభించేది. యుపిఎ అనంతరం వచ్చిన ఎన్‌డిఎలో బిజెపి సర్కారు హయాంలో 16 సార్లు గ్యాస్ ధరలను పెంచిన ఘనతను మూటగట్టుకుంది. ప్రతిదఫా రూ.50 నుంచి రూ.100 చొప్పున పెంచుకుంటూ పోతోంది. 2022 జులై ఐదున, 2023 మార్చి ఒకటిన సిలిండర్‌కు రూ.50 చొప్పున పెంచిన సంగతి తెలిసిందే. ఎనిమిదేళ్లలో రూ.64 కోట్ల మేరకు భారం పడింది. 2022 మార్చి, మే ఏడు, జులై ఏడు, 2023 మార్చి నెల నాటికి నాలుగు దఫాలకుపైగా పెంచింది. వరుస ధరల పెరుగుదల ఆయిల్ కంపెనీలకు లాభాల పంటను పండిస్తోంది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం పేరుతో గ్యాస్ ధరలను పెంచుకుంటూ పోతుం డడం ఆందోళన కలిగిస్తోంది. రష్యాపై పాశ్చాత్యదేశాలు ఆర్థిక ఆంక్షలు విధించిన నేపథ్యంలో ఇండియాకు తగ్గింపు ధరలతో గ్యాస్, పెట్రోలియం ఉత్పత్తులను రష్యా విక్రయిస్తున్నప్పటికీ సామాన్యులకు గ్యాస్ ధరలను తగ్గించకపోవడం గమనార్హం. గతేడాది సిలిండర్‌కు రూ.1050 చొప్పున సిలిండర్‌ను చెల్లించాల్సి వచ్చేది. 2023 మార్చి ఒకటిన పెంచిన ధరల పెంపుదలతో రూ.1,155 చేరులకుంది. కేంద్రంలోని బిజెపి సర్కారు వరుస క్రమంలో గ్యాస్ ధరలను పెంచుకుంటూ పోతున్న నేపథ్యంలో గ్రామీణ గృహిణులు కట్టెల పొయ్యికి మరలిపోతున్న వైనం కనిపిస్తోంది. గతంలో గ్యాస్ సబ్సిడీని కస్టమర్ల ఖాతాల్లో జమ చేసిన సంగతి తెలిసిందే. కస్టమర్ల ఖాతాల్లో సబ్సిడీ జమ చేయడం లేదనే వాదన వినిపిస్తోంది. ఒకవైపు సబ్సిడీని వినియోగదారుల ఖాతాల్లో జమ చేయకపోవడం, మరో వైపు ఉన్నఫళంగా గ్యాస్ ధరలను అమాంతంగా పెంచడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. పెట్రోలియం ఉత్పత్తుల ధరల పెంపుదల కారణంగా ఒక వైపు నిత్యావసరాలు, కూరగాయల ధరలు మండు తుండగా, మరో వైపు గ్యాస్ ధరల పెంపు రూపంలో మహిళల మనీ ప్యాకెట్లను ఖాళీ చేస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. ఇటు వంటి వినాశకర విధానాల వేగాన్ని నిలవరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

గుదిబండగా మారింది

నిత్యవసర ధరలతో పాటు అంతకంటే వేగంగా గ్యాస్ ధర ఆకాశానికి నిచ్చెన వేస్తోంది. దీంతో మళ్లీ మనం కొన్ని దశాబ్దలు వెనక్కి వెళ్లి కట్టెల పొయ్యితో వంట చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. గ్యాస్ సబ్సిడీ కూడా కేంద్రం ప్రభుత్వం ఎత్తివేసింది. రోజువారి తగ్గిన నేపథ్యంలో నిత్యావసర, గ్యాస్, పెట్రోల్ ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. దీని వల్ల సామాన్యులు జీవించలేని స్థితికి వచ్చేశారు.

- డి.ఆర్.మధురవాణి, గృహిణి, మదనపల్లె.

క్రమంగా పెంచుతున్నారు

గ్యాస్ ధర క్రమంగా పెంచుతున్నారు. గతంలోరూ. 4వందల వరకు సబ్సిడీ అకౌంట్‌లో జమ చేసేవారు. ప్రస్తుతం సబ్సిడీ లేదు. సిలిండర్ ధర రూ. 1150, డెలివరీ ఛార్జీ రూ. 40తో కలిపి రూ. 1200 వసూలు చేస్తు న్నారు. గ్యాస్ ధర అమాంతంగా పెరిగి పోవడంతో కొనలేని స్థితికి చేరుకున్నాం. ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సామాన్య మధ్య తగతి ప్రజలకు గ్యాస్ ధర భారంగా మారింది. ప్రభుత్వం గ్యాస్ ధరలను తగ్గించాలి.

ఐశ్వర్య, గృహిణి, చాపాడు.

ఆర్థిక భారం అధికమైంది

గ్యాస్ ధర పెరిగి పోవడంతో కుటుంబంపై ఆర్థిక భారం ఎక్కువగా పడింది. గ్యాస్ పై సబ్సిడీలు ఇవ్వక పోవడంతో దాదాపు రూ.1200 పెట్టాల్సి వస్తుంది. ఇతర పథకాలపై దృష్టి పెట్టిన ప్రభుత్వం గ్యాస్ సబ్సిడీపై దృష్టి పెట్టక పోవడం దురదృష్టకరం. నెలకు ఒక గ్యాస్ సిలిండర్ కొనుగోలు చేయాల్సిన పరిస్థితి వస్తుండడంతో చాలా ఇబ్బందిగా ఉంది. గ్యాస్ ధర తగ్గించి సబ్సిడీని వినియోగదారుల ఖాతాలో వేయాలి.

- లక్ష్మిదేవి, గృహిణి, వేంపల్లె

సామాన్యులు కొనే పరిస్థితిలో లేరు

అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నరేంద్ర మోడీ నిత్యావసర సరుకులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను అమాంతంగా పెంచేశారు. ప్రస్తుతం రూ. 1200 పెట్టి గ్యాస్‌ను కొను గోలు చేయా లంటే ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఉన్న సబ్సిడీని కూడా ఎత్తేశారు. గ్యాస్ ధరకు ఇలా పెంచుకుంటూ పోతే భవిష్యత్‌లో కట్టెల పొయ్యి పెట్టుకుని వండు కోవాల్సిన పరిస్థితి వస్తుంది. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్‌ను ధరను తగ్గించి సామాన్యులను ఆదుకోవాలి.

- ఝాన్సీ లక్ష్మి, కె.రామాపురం, రాయచోటి.

నగరాభివృద్ధికి పాటుపడాలి

- డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా, మేయర్ సురేష్‌బాబు
- నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో 12 ప్రధాన అంశాలపై సమీక్ష

సమీక్షలో మాట్లాడుతున్న మేయర్ సురేష్‌బాబు

ప్రజాశక్తి - కడప అర్బన్

చిత్తశుద్ధితో, సమన్వయంతో, ప్రణాళిక బద్ధంగా పనిచేసి కడప నగర అభివృద్ధికి పాటుపడాలని ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, నగర మేయర్ సురేష్‌బాబు అధికారులు, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో నగర మేయర్ అధ్యక్షతన సర్వసభ్య నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఉప ముఖ్యమంత్రి హాజరయ్యారు. కమిషనర్ ప్రవీణ్‌చంద్ సమన్వయ కర్తగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి సభను ఉద్దేశించి మాట్లాడుతూ నగరాభివృద్ధిలో భాగంగా తాగునీరు, పారిశుధ్యంకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి కడపను ఆరోగ్యకరమైన సుందర నగరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రధాన రహదారులకు విస్తరణ పనులు చేపట్టామని తెలిపారు. నగర మేయర్ సురేష్ బాబు మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి సమన్వయంతో పని చేస్తేనే ఏ కార్యక్రమమైనా విజయవంతం అవుతుందన్నారు. నగర శివార్లలో విలీనమైన పంచాయితీలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి. అభివృద్ధి చేయాలన్నారు. అంతకు ముందు కౌన్సిల్ సమావేశం అజెండాలో పొందుపరిచిన 12 అంశాలలో ప్రధానంగా 15వ ఆర్థిక సంఘం, వివిధ పనులకు కేటాయించిన నిధులు, ఖర్చు చేసిన పనులపై చర్చించారు. నగర పరిధిలో వీధిలైట్లు, డ్రైనేజీ సమస్యలు, జగనన్న కాలనీలో వసతులు, ఇళ్ల స్థలాల మంజూరు, చెత్త డంపింగ్ సమస్య, శ్మశాన వాటిక, తాగునీటి సమస్య, ఇండోర్ స్టేడియం పరిధిలోని స్కేటింగ్ రింగ్ నిర్వహణ, యుపిహెచ్ సి ల నిర్మాణం, ఎస్సి కమ్యూనిటీ శ్మశాన వాటిక కు స్థలం కేటాయింపు, ఆస్తి, నీటి, చెత్త, కమర్షియల్ పన్నుల వసూళ్ల తీరుపై ప్రజల విమర్శలు, ప్లాన్ అప్రూవల్ లేని అక్రమ కట్టడాలు, మొదలైన పలు కీలక అంశాలపై చర్చించారు. పలువురు కార్పొరేటర్లు వారి వార్డుల పరిధిలోని సమస్యల గురించి సభ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం గత సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలపై కార్పొరేషన్ అధికారులు సభాముఖంగా వివరించారు. ఈ సర్వ సభ్య సమావేశం ఎజెండాలోని 12 అంశాలను కౌన్సిల్ చర్చించి ఆమోదయోగ్యమైన తీర్మానాలను ఆమోదం అందాల్సి ఉంది. సమావేశంలో డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగం, నిత్యానందరెడ్డి, డిప్యూటీ కమిషనర్ రమణారెడ్డి, సికె దిన్నె తహశీల్దార్ గంగయ్య, నగర కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, మున్సిపల్ కార్పొరేషన్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

మేయర్ తీరుపై వామపక్ష పార్టీల ఆగ్రహం

నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో క్లాప్ పథకంలో చెత్త బుట్టల కొనుగోలులో జరిగిన అవినీతి అక్రమాలు, చెత్త పన్నులు, కార్పొరేషన్, సచివాలయ సిబ్బంది మూకుమ్మడిగా ముక్కుపిండి పన్నుల వసూళ్ల అంశాలపై ప్రశ్నిస్తున్న కార్పొరేటర్లను కవర్ చేస్తున్న ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులను మేయర్ సురేష్ బాబు బయటికి వెళ్లాలని హుకుం జారీ చేశారు. మీడియా కవరేజీని చూసి తమ కార్పొరేటర్లు శృతి మించి మాట్లాడుతున్నారనే ఉద్దేశంతో మేయర్ మీడియాను బయటకు పంపారు. దీంతో చేసేది ఏమీ లేక పాత్రికేయులు అక్కడి నుంచి నిష్క్రమించారు. మేయర్ తీరును వామపక్ష పార్టీలైన సిపిఎం, సిపిఐ నగర కార్యదర్శులు రామమోహన్, వెంకట శివ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నగర పాలక మేయర్‌కు ఇది తగదని పేర్కొన్నారు. మీడియా అంటే మేయర్‌కు చులకన భావన ఎందుకని ప్రశ్నించారు. మీడియాకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని తెలిపారు.

తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉక్కాయపల్లెలో పర్యటిస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

ఉక్కాయి పల్లి ప్రాంతంలో ఉన్న స్థానిక సమస్యలను, తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, నగర కార్యదర్శి డి.ఎం.ఓబులేసు డిమాండ్ చేశారు. సోమవారం ఉక్కాయి పల్లెలో డివైఎఫ్ఐ నగర కమిటీ నేతృత్వంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉక్కాయిపల్లి ఏర్పడి దాదాపుగా 30 ఏళ్లు పూర్తవుతున్నా డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయడంలో కార్పొరేషన్ యంత్రాంగం విఫలమైందని విమర్శించారు. నాలుగేళ్లుగా నీటి సమస్యతో స్థానికులుతీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తెలిపారు. అనేకమార్లు పైప్ లైన్ సైజును మార్చాలని సచివాలయం, కార్పొరేషన్ అధికారులకు విజ్ఞప్తి చేసిన పట్టించుకున్నా పాపాన పోలేదన్నారు. పందుల సైరవిహారంతో వృద్ధులు, చిన్నపిల్లలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. డంపింగ్ యార్డ్‌లో ఇప్పటికే పార్కు కోసం పనులు చేపట్టి పూర్తి అయిన ప్రారంభానికి నోచుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన వారందరికీ పింఛన్లు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, నాయకులు యూసఫ్, రషీద్, రమణ, బాషా, స్థానికులు పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలి

కడప అర్బన్ : పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్. అమీర్‌బాబు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్య నిర్వహక కార్యదర్శి యస్.గోవర్ధన్ రెడ్డి, నగర అధ్యక్షులు సానపురెడ్డి శివ కొండారెడ్డి, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వికాష్ హరిక్రిష్ణ, తెలుగు రైతు నాయకుడు లక్ష్మి రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం విద్యుత్ ఎస్ఇ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలతో సామాన్య మధ్య తరగతి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి సానపు రెడ్డి రవిశంకర్ రెడ్డి, టిడిపి నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్,నక్కల శివరామ్, జింక శ్రీనివాసులు,నబీకోట్ శ్రీనివాసులు, సుధాకర్ యాదవ్, కొండా సుబ్బయ్య, మేకల వేంకటేష్ యాదవ్, బుర్రి రెడ్యెయ్య యాదవ్, ఓబుల్ రెడ్డి,వార్డు ఇన్చార్జులు జనార్ధన్ రెడ్డి , బండి జయశేఖర్, ఖాజాపీర్, శ్రీనివాసులు, రామలక్షుమ్మ, రమేష్ పాల్గొన్నారు.

హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ అధ్యక్షులుగా బాదుల్లా

ప్రజాశక్తి- కడప అర్బన్



హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులుగా సుంకేసులా బాదుల్లాను నియమించారు. సోసియల్ జస్టిస్ ఫర్ ఇంటర్ నేషనల్ సివిల్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ ఆంటీ క్రైమ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్‌కు నాలుగేళుగా రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఆయన పని చేశారు. బాదులా సేవలను గుర్తించి నేషనల్ ప్రెసిడెంట్ గోపినాథ్, నేషనల్ చైర్మన్ సౌకత్ మిర్జాల ప్రోత్సాహంతో రాష్ట్ర అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా సుంకేసుల బాదుల్లా మాట్లాడుతూ సామాజిక న్యాయం, మానవ హక్కులు, నేర రహిత సమాజం కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. రాష్టంలో ఎక్కడ మానవ హక్కులకు భంగం కలిగిన పోరాటం చేస్తానని తెలిపారు. ఈ అవకాశం ఇచ్చిన లమా, వారి బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వడదెబ్బ నివారణకు మందులు పంపిణీ

ప్రజాశక్తి-చింతకొమ్మదిన్నె

మండల పరిధిలోని సికె దిన్నె జిల్లా పరిషత్ హై స్కూల్‌లో సోమవారం స్థానిక ప్రభుత్వ హోమియో వైద్యశాల డాక్టర్ షాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో వడదెబ్బ నివారణకు మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోమియో పితామహుడు క్రిస్టియన్ ఫెడరిక్ శామ్యూల్ హానీమన్ జయంతిని ప్రపంచ హెూమియోపతి దినోత్సవంగా నిర్వహించుకుంటామన్నారు. 1755 ఏప్రిల్ 10న జర్మనీలోని హెూనిమాన్ మిస్న అనే కుగ్రామంలో ఆయన జన్మించారన్నారు. 1790లో హోమియోపతి సిద్ధాంతాన్ని సిమిలియ, సిమిలిబస్ క్యూరెన్టర్ కనుగొన్నారని తెలిపారు. హోమియో మందులు వాడడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని ఆయన తెలియజేశారు, అనంతరం దాదాపు 575 మంది విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శైలజ, ఉపాధ్యాయులు కేదార్నాథ్, హరినాథ్, శ్రీధర్ పాల్గొన్నారు.

ఐసిడిఎస్ కార్యాలయాన్ని యథాస్థానంలో ఉంచాలి

చెన్నూరు : కడప బాలాజీ నగర్‌లో ఉన్న ఐసిడిఎస్ గ్రామీణ కార్యాలయాన్ని చింతకొమ్మదిన్నె మండలానికి మార్చకుండా యథాస్థానంలో ఉంచాలని మండల అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు సోమవారం ఎంపిపి కార్యాలయంలో ఎంపిపి చీర్ల సురేష్ యాదవ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ కార్యాలయం కింద ఐదు మండలాలకు సంబంధించిన అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు, వాటిలో చెన్నూరు, వల్లూరు, చింతకొమ్మదిన్నె, కాజీపేట, పెండ్లిమర్రి మండలాలు పనిచేస్తు న్నాయ న్నారు. మండలాలకు సంబంధించి విభజన చేశారని, ఇందులో భాగంగా కడపలో ఉండే కార్యాలయాన్ని చింతకొమ్మదిన్నె మండలానికి మార్చాలని డిపార్ట్ మెంట్ నుంచి ఆదేశాలొచ్చాయని, అంతదూరం వెళ్లాలంటే ఇబ్బందులున్నాయని, దయచేసి కార్యాలయాన్ని మార్చకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

రేపు జిల్లా క్రికెట్ జట్ల ఎంపికలు

కడప : ఈనెల 12న అండర్ -19, సీనియర్స్ జిల్లా క్రికెట్ జట్ల ఎంపికలు కడపలోని వైయస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలోని క్రికెట్ నెట్స్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎ. రెడ్డి ప్రసాద్, డిసిఓఎస్. ఖాజా మైనుద్దీన్ తెలిపారు. అండర్ -19 జిల్లా జట్టు ఎంపికల్లో క్రీడాకారులు 2004 ఏప్రిల్ 1 తరువాత జన్మించి ఉండాలని తెలిపారు. తప్పనిసరిగా పదవ తరగతి మార్కుల జాబితా, జన్మ దిన ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డులకు సంబంధించి ఒరిజినల్ కాపీలతోపాటు మూడు సెట్ల జిరాక్స్ కాపీలు తీసుకరావాలన్నారు. క్రీడాకారులు క్రికెట్ కిట్ తెచ్చుకోవాల్సి ఉంటుందన్నారు.

ముస్లిం యువత ఉమ్రా యాత్ర చేపట్టాలి

ప్రజాశక్తి- కడప అర్బన్

రషీద్‌ఖాన్‌ను సన్మానిస్తున్న సొసైటీ అధ్యక్షులు

నగరానికి చెందిన జెకె జనం కోసం యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్య క్షులు లయన్ పటాన్ ఖాదర్బాషా ఇటీవలే ఉమ్రా యాత్ర చేపట్టి తిరిగి కడప నగరానికి వచ్చారు. ఈ సందర్భంగా సోమవారం వైసిపి రాష్ట్ర నాయకులు అఫ్జల్ ఖాన్, తనయుడు రషీద్ ఖాన్‌ను సత్కరించి పవిత్రమైన మక్కానుంచి తెచ్చిన ప్రసాదాలను అందజేశారు. ముస్లిమ్ యువత ఉమ్రా యాత్ర చేపట్టాలన్నారు. కార్యక్రమంలో రాయల్ కరిముల్లా ఎస్‌ఎండి సలీం బాషా పాల్గొన్నారు.

గర్భిణులు సమతుల్య ఆహారం తీసుకోవాలి

అట్లూరు : గర్భిణులు సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల శిశువు ఎదుగుదల బావుంటుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ కె. హమీదా బేగం పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి మాతృత్వ యోజన పథకం ద్వారా గర్భిణులను పరీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గర్భిణీ పోషకాలు కలిగిన ఆకుకూరలు, మాంసకృతులు, ఖనిజ లవణాలు, విటమిన్స్, ప్రోటీన్స్ కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు. హై రిస్క్ గర్భిణులు వైద్యుల పర్యవేక్షణలో ఉండాలన్నారు. సమస్య వచ్చినప్పుడు 108 ఫోన్ చేసి ఆస్పత్రికి వెళ్లాలని చెప్పారు. ఐరన్ , కాల్షియం మాత్రలు తప్పక తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి వి భాస్కర్, సిహెచ్ఒ మురళీ, స్టాఫ్ నర్స్ సులోచన, గర్భిణులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

డిఎస్‌సి అభ్యర్థులందరికీ ఉద్యోగాలివ్వాలి

కడప అర్బన్ : డిఎస్‌సి-98 అర్హులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిఇఒ కార్యాలయం ఎదుట అభ్యర్థులు సోమవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 580 మంది డీఎస్సీ -98లో వెరిఫికేషన్ ద్వారా ముఖ్యమంత్రి కార్యాలయానికి విద్యాశాఖ అధికారులు పంపాలని తెలిపారు. జిల్లాలో కేవలం 172 మందికి మాత్రమే ఉద్యోగాలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీని ద్వారా 408 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు దూరమయ్యే పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. సిఎం జగన్ స్పందించి డీఎస్సీ 98 అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అభ్యర్థులు చంద్రమౌళి, మురళీమోహన్ రెడ్డి, ఎరుకలయ్య, శివాజీ, సుధాకర్, నారాయణరెడ్డి, సాంబశివారెడ్డి, రమణారెడ్డి, జనార్ధన్,గుర్రప్ప, వెంకటరమణ,చంద్రశేఖర్, రమేష్, పుల్లయ్య, వాసు, రామ్మోహన్, రమణయ్య పాల్గొన్నారు.

జనం భవిష్యత్ అంధకారమే

కడప : 'జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం అయితే జనం భవిష్యత్తు అంధకారమే అవుతుందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఆర్టిఐ చైర్మన్ కోటపాటి లక్షుమయ్య అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు జగనన్నే మా భవిష్యత్తు అంటూ కొత్త కార్యక్రమం చేపట్టడం జరిగింది, మీరు ప్రజలలోకి వెళ్లి సంక్షేమ పథకాల గురించి అడగటం తమకు చాలా సంతోషంగా ఉంది కానీ పెరిగిన నిత్యావసర సరుకులు, విద్యుత్ ఛార్జీలు, పెట్రోల్, డీజలు, గ్యాస్ ధరల రేట్ల గురించి , అడగాలని యువజన కాంగ్రెస్ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. విలేకరుల సమావేశంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యూత్ జోడో బూత్ జోడో రాష్ట్ర కోఆర్డినేటర్ నందిమండలం విజయ్ సుశీల్ కుమార్, యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు అమీర్, యువజన కాంగ్రెస్ ఆర్టిఐ సెల్ నాయకులు వినయ్, రాజు పాల్గొన్నారు.

విద్యుత్ సౌకర్యం కల్పించాలని వినతి

గోపవరం : మండల పరిధిలోని సుందరయ్య కాలనీకి విద్యుత్ సౌకర్యం కల్పించాలని స్థానిక మహిళలు సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ దామోదర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ 25 సంవత్సరాల నుంచి 1500 కుటుంబాలు నివాసం నివాసముంటున్నాయని, కొన్ని ఇళ్లకు విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. తాగునీటి కోసం రాత్రులు బయట తిరగాలంటే ఎలాంటి విషపురుగుల బెడద అధికమైందన్నారు. విద్యుత్ మీటర్ల కోసం ఎన్ఒసి మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకటేశు, ఇరగతిన్నె రమణరాజు, రాయప్ప, బాలస్వామి, సంజీవ్, మహిళా నాయకులు ఖైరున్ ఫాతిమా, పెంచలమ్మ, మాధవి సుందరయ్య కాలనీవాసులు పాల్గొన్నారు.

గణితంలో 172 మంది గైర్హాజర్

కడప అర్బన్ : పదవ తరగతి వార్షిక పరీక్షల్లో భాగంగా సోమవారం మ్యాథమెటిక్స్ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. 27,924 మంది పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 27,552 మంది విద్యార్థులు హాజరయ్యారు. 172 మంది గైర్హాజరయ్యారు. ఫ్లయింగ్ స్క్వాడ్ 56, డీఈవో 9, పరీక్ష ఫలితాలు నాలుగు కేంద్రాలను తనిఖీ చేశారు. ఇలాంటి డి బార్లు నమోదు కాలేదు.

సమావేశంలో మాట్లాడుతున్న బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.వి.రాఘవరెడ్డి

15న జూనియర్ సివిల్ జడ్జి మోడల్ పరీక్ష

కడప : కడప బార్ అసోసియేషన్, ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్(ఐఎఎల్) సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 15 న జూనియర్ సివిల్ జడ్జి మోడల్ పరీక్షను నిర్వహిస్తున్నట్లు కడప న్యాయవాదుల సంఘం ఆర్ అసోసియేషన్ అధ్యక్షులు జి.వి. రాఘవరెడ్డి, భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సి సుబ్రహ్మణ్యం తెలిపారు. సోమవారం కడప బార్ అసోసియేషన్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పరీక్ష కడప జిల్లా కోర్టు కాంప్లెక్స్ బార్ అసోసియేషన్ హాలులో నిర్వహిస్తామన్నారు. అభ్యర్థులు తమ పేర్ల నమోదు కోసం 9440210558లో సంప్రదించాలన్నారు. పరీక్షకు హాజరు అయ్యే న్యాయవాదులు పెన్, ప్యాడ్ వారే తెచ్చుకోవాలని అన్నారు. సమావేశంలో ఐఎఎల్ నాయకులు ఎల్. నాగ సుబ్బారెడ్డి, జి.వి. మారుతిరెడ్డి, ఎ.వి. శివరామ్, న్యాయవాదులు వి.రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

కార్మికులకు దుస్తులు అందజేత

దుస్తులు పంపిణీ చేస్తున్న సుభాన్‌బాష

కడప : వికాస్ విద్యా సంస్థల అధినేత ఎస్. సుభాన్‌బాష ఆధ్వర్యంలో రంజాన్ మాసం పురస్కరించుకుని సోమవారం సొంత కార్యాలయంలో కడప మున్సిపల్ కార్పొరేషన్ పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఐస్ క్రీమ్ రవి, గుంత బజారు మస్జిద్ కమిటీ సభ్యులు ఉస్మాన్ ఖాన్, మాయన షఫీ ఉల్లాఖాన్, రఫీఉద్దీన్, మైనార్టీ నాయకులు సుల్తాన్ బాబా,రియాజ్ ఉద్దీన్, ఖదీర్, అలీ, ముబారక్ పాల్గొన్నారు.

'నల్లారి' వ్యాఖ్యలు విడ్డూరం

ప్రజాశక్తి-కడప

చివరి బంతి ఆటగాడు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తన ఆస్తులు కాపాడుకోవడానికి మాత్రమే బిజెపి పార్టీలో చేరి, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ మీద, పార్టీ పెద్దల మీద వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో ఈ పరిస్థితులు రావడానికి కారణం నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి కాదా అని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా, విభజన జరుగతుందని తెలిసి కూడా, చివరి బంతి తన వద్ద ఉంది అంటూ, ఆంధ్రులను మోసం చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. ఇష్టానుసారం కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని విమర్శిస్తే ఆంధ్ర రాష్ట్రంలో తిరగలేని పరిస్థితులు వస్తాయని హెచ్చరించారు.

చలివేంద్రం ఏర్పాటు సంతోషకరం

ప్రజాశక్తి - వేంపల్లె

వేసవిలో ప్రయాణికుల కోసం చలివేంద్రాలు ఏర్పాటు చేయడం సంతోషకరమని మాజీ ఎమ్మెల్సీ సతీష్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఎన్టీఆర్ సర్కిల్‌లో లాడ్జీ ఇమామ్ సాబ్ జ్ఞాపకార్థం షబ్బీర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని సతీష్ కుమార్ రెడ్డి, మాజీ సర్పం చు విష్ణువర్ధన్‌రెడ్డి ప్రారం భించారు. కార్య క్రమంలో టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, పివి రమణ, మోహన్‌రెడ్డి, నల్లగారి కృష్ణారెడ్డి, మహబూబ్ షరీఫ్, గొటూరు నాగభూషణం, మహమ్మద్, అహమ్మద్, బాబు, జబ్బీర్, అక్బర్, పలువురు సతీష్ అభిమానులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సతీష్‌రెడ్డి

గంగమ్మకు 'పుట్టా' ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - ఖాజీపేట

మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో గంగమ్మ తల్లి అమ్మవారి తిరుణాల సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారికి గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అమ్మ వారిని దర్శిం చుకోవడానికి పరిసర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుని చల్లను నైవేద్యంగా సమర్పించారు. మైదుకూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి పుట్టా సుధాకర్ యాదవ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికి, సన్మానించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, టిడిపి నాయకులు హాజరత్ యాదవ్ పాల్గొన్నారు.

పరిపాలన అధికారిగా రాంభూపాల్‌రెడ్డి

వేంపల్లె : ఆర్‌జెయుకెటి యూనివర్సిటీ పరిధిలోని ఇడుపులపాయి ట్రిపుల్‌ఐటీలో నూతన పరిపాలన అధికారిగా రాంభూపాల్‌రెడ్డిని నియమించినట్లు ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్ సంధ్యారాణి తెలిపారు. ఆ మేరకు సోమవారం రాంభూపాల్‌రెడ్డికి డైరెక్టర్ సంధ్యారాణి నియామక పత్రాన్ని అందజేశారు. గతంలో పరిపాలన అధికారిగా ఉన్న మహమ్మద్ జిలానీ స్థానంలో సివిల్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉన్న రాంభూపాల్‌రెడ్డిని ఉన్నతాధికారులు నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరి సహకారంతో పరిపాలన శాఖకు సంబంధించి సమస్యలను అధిగమించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ట్రిపుల్‌ఐటీ ఉన్నతాధికారులు కృతజ్ఞతలు తెలిపారు.

'రాష్ట్రాభివృద్ధి టిడిపితోనే సాధ్యం'

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

రాష్ట్రాభివృద్ధికి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు పేర్కొ న్నారని టిడిపి కార్యదర్శి జంబాపురం వెంకట రమణారెడ్డి తెలి పారు. సోమవారం మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శులు, నియోజ కవర్గ పరిశీల కులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జంబాపురం రమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు ప్రజాస్వామ్యం పతనమయ్యేలా వైసిపి ప్రభుత్వం ఉందన్నారు. ప్రజాస్వామ్యం పరిరక్షిం చుకోవాలన్నా, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించుకోవాలన్నా 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని.. అందుకు దిశానిర్దేశం చేశారన్నారు. ప్రతి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేయాలని అచ్చెన్నాయుడు కోరారన్నారు.

సమావేశంలో జంబాపురం వెంకటరమణారెడ్డి

వాటర్‌ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి - మైలవరం

మండల పరిధిలోని పొన్నంపల్లి గ్రామ పంచాయతీకి చెందిన గంగుల నారాయణ పల్లి గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి, సర్పంచు ఆర్.చంద్రశేఖర్ యాదవ్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మంచినీరు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. గ్రామంలో నిర్మిస్తున్న మురుగునీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలించారు. త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదే గ్రామానికి చెందిన నాగేంద్ర అనే కార్యకర్తకు ప్రమాదం జరిగిందనే విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నార్పరెడ్డి శివగురివిరెడ్డి, తొలివేముల ఎంపిటిసి మార్తల రామసుబ్బారెడ్డి, చిన్న కొమెర్ల సర్పంచు జగదీశ్వర్‌రెడ్డి, వైసిపి యువ నాయకులు వినయ్‌కుమార్‌రెడ్డి, శివభాస్కర్‌రెడ్డి, జడ్‌పిటిసి మహాలక్ష్మి, ఎంపిపి సావిత్రమ్మ, చరిత బిల్డర్స్ అధినేత చెన్నకేశవరెడ్డి, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

జగన్‌తోనే రాష్ట్రం అభివృద్ధి

ప్రజాశక్తి - ఖాజీపేట

ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయ నింపజే స్తున్నారని, అర్హత గల ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందు తున్నా యని వైసిపి నాయకులు ఇరగం రెడ్డి నాగేశ్వర్‌రెడ్డి, మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు మున్వర్ హుస్సేన్ తెలిపారు. సోమవారం బెస్త కాలనీ, పుల్లూరు, రహమత్‌ఖాన్‌పల్లె గ్రామాల్లో మా నమ్మకం నీవే జగన్ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచు యేసు రత్నం, ఉప సర్పంచు హఫీజుల్లా, సచివాలయ కన్వీనర్లు ముజిపుల్లా, లక్ష్మిరెడ్డి, చంద్రఓబుల్‌రెడ్డి, ఎంపిటిసి సుజనమ్మ పాల్గొన్నారు. **ఎర్రగుంట్ల** : జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు వార్డు కౌన్సిలర్ జంషీద్ ఆధ్వర్యంలో సోమవారం 14వ వార్డులో మా భవిష్యత్ నువ్వే జగన్.. మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో భాగంగా నాయకులు పర్యటించారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి షాహిద్, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు. **బి.కోడూరు** : మండలంలోని మున్నెల్లి గ్రామ పంచాయతీ టంటంవారిపల్లిలో సోమవారం వైసిపి నాయకులు ఒ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జగన్ ప్రభుత్వంలో అందిన, అందబోతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైసిపి ప్రభు త్వంపై నమ్మకం ఉంచి గ్రామంలో 50 కుటుంబాలు వైసిపిలో చేరాయి. కార్య క్రమంలో పార్టీ నాయకులు ఒ ప్రభాకర్‌రెడ్డి, సిద్దేశ్వరరెడ్డి, గ్రామ నాయకులు మున్నెల్లి గ్రామ ఉపసర్పంచు ఒ వెంకట్రామరెడ్డి, ప్రజలు పాల్గొన్నారు. **చెన్నూరు** : సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లు సమన్వయంతో పని చేసి 'జగనన్న మా భవిష్యత్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమలాపురం ఎంఎల్ఎ రవీంద్రనాథరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపిపి కార్యాలయంలో జగనన్న మా భవిష్యత్ కార్యక్రమానికి సంబంధించి ముఖ్య న్యాయకులతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో ఎంపిపి చీర్ల సురేష్‌యాదవ్, వైసిపి మండల కన్వీనర్ జి.ఎన్. భాస్కర్ రెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్‌విఎస్ఆర్, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ప్రతాపరెడ్డి సుబ్బారెడ్డి, పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను వివరిస్తున్న వైసిపి నాయకులు

'కొనిరెడ్డి' ఆధ్వర్యంలో మజ్జిగ కేంద్రం

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : పట్టణంలోని శివాలయం సర్కిల్‌లో సోమవారం కొత్తపల్లి సర్పంచు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి కొనిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.3కే మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే రాచమల్లు సోదరుడు కిరణ్‌రెడ్డి హాజరయ్యారు. పలువురు యువకులు, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

నరసింహ మృతి బాధాకరం

ఖాజీపేట : ఐటిడిపి కడప పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి నరసింహ మృతి బాధాకరమని ఆ పార్టీ యువ నాయకులు రావులపల్లె పదో వార్డు సభ్యులు తుట్టే రాము యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో విచారం వ్యక్తం పరిచారు. నరసింహ పార్టీ అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని తెలిపారు.

సరదాలు.. కాకూడదు విషాదాలు

- వేసవిలో పిల్లలపై తల్లిదండ్రులు, పెద్దలు దృష్టి పెట్టాలి

బావిలో ఈత కొడుతున్న చిన్నారులు, పెద్దలు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఆనందం, సరదా ఆ కుటుంబంలోని తల్లిదండ్రులకు, బంధువులకు విషాదం కాకూడదు. వేసవి వచ్చిందంటే పిల్లల ఆనందానికి అవధులుండవు. వారి సరదాలకు అంతే ఉండదు. అయితే ఆ సరదాలు ఆయా కుటుంబాల్లో విషాదం చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని పలువురు సూచిస్తున్నారు. వేసవి తాపం తాళలేక కొంతమంది చిన్నారులు, పెద్దలు సైతం కాలువలు, చెరువు, బావుల్లోకి ఈతకు వెళతారు. ఈత అనేది అన్ని వయసుల వారికీ సరదానే. అయితే ఈత సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలి. అతిగా, అనాలోచితంగా ఉండరాదు. హద్దు దాటి ప్రవర్తిస్తే పూడ్చలేని నష్టాలు జరిగిపోతాయి. పలువురికి జీవితాతం విషాదాన్ని మిగుల్చుతాయి. పలు సంఘటనలను మనం పలు మాధ్యమాల ద్వారా చూస్తూ బాధపడతాం. ఈ క్రమంలో అందరూ అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలి. తమ పిల్లలపై సెలవుల్లో నిఘా పెట్టాలి. వారిని నిత్యం అప్రమత్తం చేస్తూ ఉండాలని మేధావులు, పెద్దలు సూచిస్తున్నారు. రెండేళ్లుగా ఎక్కడ చూసినా నదులు, కాలువలు, బావులు, చెరువులు, జలాశయాలు నీటితో ఉంటున్నాయి. ఒంటిపూట బడులు, ఆ తర్వాత సెలవులు రానున్న నేపథ్యంలో పిల్లలు తమ స్నేహితులతో కలిసి ఈత కోసం పలు జలాశయాల్లోకి వెళుతుంటారు. మరి కొందరు బైక్‌లో రైడింగ్ చేస్తుంటారు. ఇవి శృతిమించితే పెద్ద ప్రమాదాలు జరుగుతాయి. ముఖ్యంగా తల్లిదండ్రులు, పెద్దలు ఈ రెండు విషయాల్లో పిల్లలను గమనిస్తూండాలి. వారికి సరైన సూచనలు, అవసరమైతే వారితోపాటు వెళ్లి పర్యవేక్షించాలి.

జగన్ పాలనను చూసి ఓర్వలేకే టిడిపి విమర్శలు

ప్రజాశక్తి - జమ్మలమడుగు

జగనన్న సంక్షేమ పాలనను చూసి ఓర్వలేక తెలుగుదేశం పార్టీ నాయకులు విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని 10వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా అర్హత ప్రామాణికంగా ప్రతి గడపకు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ కనుసన్నల్లో తెలుగుదేశం పార్టీ మద్దతుదారులకే సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు. స్థానికులు డ్రయినేజీ, రోడ్లు, విద్యుత్ స్తంభాలు మార్చాలని ఆయన దృష్టికి తేగా, వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. 10వ వార్డు కౌన్సిలర్ ఎ. సలోమి, కో-ఆప్షన్ సభ్యులు లక్ష్మయ్య, పర్యాటక శాఖ డైరెక్టర్ లోగిడి జయన్న, పార్టీ సీనియర్ నాయకులు రిషికేశ్వర్‌రెడ్డి, కిరణ్‌కుమార్, వేణు యాదవ్, బడిగింజల చంద్రమౌళి, చాంద్‌బాబా అలీ, నాయ కులు, మున్సిపాలిటీ అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించండి : ఎమ్మెల్యే

సుపరిపాలన అందిస్తున్న వైసిపి ప్రభుత్వాన్ని ఆదరించాలని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రెండోసారి జగన్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించుకుందాం అంటూ పిలుపునిచ్చారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకోవాలన్నారు. సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయోలేదో ఆరా తీయాలన్నారు. గత ప్రభుత్వ పాలనలో సంక్షేమం ఊసే లేదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వేల్పుల శివమ్మ, హస్తకళల చైర్ పర్సన్ బడిగింజల విజయలక్ష్మి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లా జానీ, డైరెక్టర్ మార్బుల్ శ్రీను, కౌన్సిలర్లు పోచిరెడ్డి, సలోమి, కో -ఆప్షన్ సభ్యులు లక్ష్మయ్య, వైసిపి నాయకులు బిపారి షామీర్ అలీ, సురేష్ పాల్గొన్నారు.

గడపగడపకూ కార్యక్రమంలో ఎమ్మెల్యే, నాయకులు

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నిరసన తెలుపుతున్న ఎపి చేనేత కార్మిక సంఘం నాయకులు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరనాల శివనారాయణ కోరారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన తెలిపి, ఎఒ ఇక్బాల్‌బాషాకు వినతిపత్రమిచ్చారు. ఈ సందర్భంగా శివనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేనేతలపై జిఎస్‌టి విధించడం ద్వారా వస్త్ర రంగానికి భారమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు 3 సెంట్ల స్థలం ఇవ్వాలని, గృహాలు కట్టించుకునేదానికి ప్రభుత్వం ఇచ్చే రూ.1.80 లక్ష సరిపోదని తెలిపారు. ప్రస్తుత ధరలకు అనుగుణంగా రూ.ఆరు లక్షలు ఇవ్వాలన్నారు. ప్రధానంగా ప్రతి చేనేత కార్మికుడికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు సౌకర్యం గతంలో ఇచ్చేవారని నిదానంగా అది మారుస్తూ వచ్చారన్నారు. అర్హులైన ప్రతి చేనేత కార్మికుడికి బేషరతుగా ముద్రా రుణాలు ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరుతున్నామన్నారు. లేకుంటే రాబోవు రోజులలో చేనేతల సత్తా చూపిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు సంజీవ రాయుడు, కృష్ణ, మధు, సుబ్బన్న, శ్రీను పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని టిడిపి నిరసన

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలు పేదలు, మధ్య తరగతి, రైతులపై పెనుభారం కానుందని, వీటిని వెంటనే తగ్గించాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జివి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. చంద్రబాబు ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని యర్రగుంట్ల బైపాస్ రోడ్డులో సబ్‌స్టేషన్ వద్ద ధర్నా చేశారు. అంతకు ముందు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బండి విజయభాస్కర్ రెడ్డి, తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, సాన విజయ భాస్కర్‌రెడ్డి, ఆవుల దస్తగిరిరెడ్డి, కుతుబుద్దీన్, వేణుగోపాల్, కోటా శ్రీదేవి, ఖలీల్, రామాంజనేయులు, లక్ష్మీనారాయణమ్మ, పీట్టర్ రఫీ, శ్రీను, పగిడాల దస్తగిరి, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్** : వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసగించడం ఇకనైనా మానుకోవాలని టిడిపి జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి అన్నారు. సోమవారం గృహ విద్యుత్ ఛార్జీలు, మోటర్లకు మీటర్లు బిగింపు విధానంపై నిరసన చేపట్టారు. ముందుగా భూపేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుంచి పాత బస్టాండ్, స్టేట్ బ్యాంకు, సంజామలమోటు, పెద్ద పసుపులమోటు మీదుగా స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. దేవగుడి యూత్ నాగేశ్వర్‌రెడ్డి, తులసిరెడ్డి, కిరణ్ రాయల్, హనుమంతు నాయక్, ఖదీర్, పొన్నతోట శీను, మల్లికార్జున, వెల్డింగ్ గైబు, సర్దార్, జింకల బాషా, జయచంద్ర, నాయకులు, కార్యకర్తలు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు. **పులివెందుల టౌన్** : రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంపు, రైతుల మోటర్లకు మీటర్ల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని టిడిపి పులివెందుల నియోజకవర్గ ఇన్‌ఛార్జి రవీంద్రనాథ్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆ మేరకు సోమవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి, విద్యుత్ కార్యాలయం వద్ద నిరసన చేశారు. ఎఇ మురళికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు రాఘవరెడ్డి, తూగుట్ల మధుసూదన్‌రెడ్డి, కడప జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుడు కొమెర నాగరాజు, టిడిపి నాయకులు శివ మోహన్‌రెడ్డి వెంకట్రామిరెడ్డి, విశ్వనాథరెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, నియోజకవర్గంలోని టిడిపి నాయకులు రోడ్డుపై బైఠాయించారు.

రక్తహీనత రాకుండా చూసుకోవాలి

ప్రజాశక్తి - చాపాడు

రక్తహీనత రాకుండా గర్భిణులు చూసుకోవాలని మండల వైద్యాధికారి రాజేష్ కుమార్ సూచించారు. పిహెచ్‌సిలో ప్రధానమంత్రి మాతృత్వ యోజన ద్వారా సోమవారం గైనకాలజిస్ట్ సుమిత్ర గర్భిణులకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్‌కుమార్ మాట్లాడుతూ గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. పిహెచ్‌సిలో మహిళా వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని, ప్రసవానికి ఇక్కడికే రావాలని కోరారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన వారికి చాపాడు మాజీ సర్పంచు అక్బర్‌వలి దంపతులు భోజన ఏర్పాటును కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ కావ్య, డాక్టర్ ఓబులేసు, ఐసిడిఎస్ సిడిపిఒ సావిత్రమ్మ, సూపర్‌వైజర్ సుబ్బరత్నమ్మ, సిహెచ్ఒ రాముడు, టిడిపి మండల నాయకులు వైవి సుబ్బారెడ్డి, రవిశంకర్‌రెడ్డి, ఎన్ఆర్ఐ అబ్దుల్ కరీం, సలీం, రామ్మోహన్, రజినీకాంత్, రాకెట్ రఫీ, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.
ముద్దనూరు : గర్భిణులు పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు కరిష్మా, శ్రీకాంత్ సూచించారు. స్థానిక పిహెచ్‌సిలో సోమవారం ప్రధానమంత్రి మాతృత్వ సురక్ష యోజన పథకంలో భాగంగా డాక్టర్ కరిష్మా గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు సురక్షితం అన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఒ మహదేవ, సూపర్‌వైజర్ శోభాకుమారి, ఎమ్ఎల్‌హెచ్‌పిలు, స్టాఫ్‌నర్స్ రమాదేవి, ఫార్మాసిస్టు జగదీష్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : గర్భిణులు నెల నెల తప్పక పరీక్షలు చేసుకోవాలని శ్రీ కృష్ణ హాస్పిటల్ స్త్రీ వ్యాధి, గర్భిణీల నిపుణురాలు డాక్టర్ సగిలి సుస్మిత పేర్కొన్నారు. సోమవారం కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి వచ్చిన గర్భిణులకు సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో సిహెచ్ఒ క్రిష్ణమ్మ, సూపర్‌వైజర్ చంద్రకళ, సిహెచ్ఒలు ప్రణీత, శిరీష, సీనియర్ అసిస్టెంట్ మధు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్‌లో అఖిలపక్ష నాయకుల అరెస్టు

కడప అర్బన్ : రాష్ట్రవ్యాప్తంగా దళితులు మైనార్టీలపై దాడులను అరికట్టాలని, పశు సంవర్ధక శాఖ డిడి డాక్టర్ అచ్చెన్న హత్యపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని, వాస్తవాలను వెలికి తీసి నిజమైన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష పార్టీల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడలోని సిఎం క్యాంప్ కార్యాలయ ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో సోమవారం కడప నుంచి చలో విజయవాడకు బయలుదేరుతున్న సిపిఐ, టిడిపి, కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కడప రైల్వేస్టేషన్‌లో పోలీసులు అరెస్టు చేసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టు అయిన వారిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.ఎ. సత్తార్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, నాయకులు ఓబుల్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. చంద్రశేఖర్, గుంటి వేణుగోపాల్, కె.సి. బాదుల్లా, సిపిఐ జిల్లా సమితి సభ్యులు దళిత కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ఓబయ్య, ఇన్సాఫ్ నగర కార్యదర్శి మైనుద్దీన్, లింగన్న ఉన్నారు.

అరెస్టయిన అఖిలపక్ష నాయకులు

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

రైతులు పండించిన చీనీ కాయలకు మార్కెట్ యార్డులో సూటు లేకున్నా దళారులు కొనుగోలు చేయడం అభినందనీయమని పాడా ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి, మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గోటూరు చిన్నప్ప అన్నారు. సోమవారం రైతులు విక్రయించేందుకు చీనీ కాయల వేలం పాటను నిర్వహించారు. ఈ వేలం పాటలో రూ.20,000 పాడగా నారాయణరెడ్డి రూ.29 వేలకు పాట పాడి 18 టన్నుల ఏ గ్రేడ్ చీనీ కాయలను దక్కించుకున్నారు. అదే రైతుకు సంబంధించిన బి గ్రేడ్ చీని కాయలను రూ.11 వేలతో రెండున్నర టన్ను చీనీ కాయలను దక్కించుకున్నారు. మరో రైతు పండించిన చీనీ కాయలను భాస్కర్ అనే దళారి రూ.26,500కు ఏ గ్రేడ్ కాయలను వేలంలో దక్కించుకున్నారు. కార్యక్రమంలో వైయస్సార్ హార్టికల్చర్ బోర్డు మెంబర్ ప్రసాద్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్వోత్తమ్‌రెడ్డి, సైదాపురం చంటి, ప్రతాప్‌రెడ్డి, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న అనిల్‌కుమార్‌రెడ్డి

అనాథ వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో ఉన్న అనాథ వృథాశ్రమంలో వృద్ధులకు విఆర్ఒ రాఘవేంద్రరెడ్డి అన్నదానం చేశారు. రాఘవేంద్రరెడ్డి బామ్మర్ది పవన్ భార్గవ్‌రెడ్డి జ్ఞాపకార్థం సోమవారం మూడు పూటలా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది తన బామ్మర్ది పవన్ పేరు మీద అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. ఆశ్రమ నిర్వాహకులు వెంకటసుబ్బయ్య చేస్తున్న కృషి చాల సంతోషాన్ని కలిగిస్తున్నట్లు చెప్పారు. పులివెందులకు చెందిన వైసిపి నాయకుడు దంతులూరి కృష్ణ పుట్టిన రోజు సందర్భంగా సేవాదల్ నాయకుడు రఫీ ఆధ్వర్యంలో అనాథ వృద్ధులకు పండ్లు, స్వీట్స్ పంపిణీ చేసి వారి మధ్య కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకుడు బాబా షరీఫ్, మధుసూదన్‌రెడ్డి, మస్తాన్, నజీర్, అజయ్, అజ్మీర్, కమల్ పాల్గొన్నారు.
– ఇఫ్తార్ సమయంలో భోజన ప్యాకెట్లును ఎంపిటిసిలు కటిక చంద్రశేఖర్, మణి గోపాల్‌రెడ్డి అందజేశారు. సోమవారం సాయంత్రం స్థానిక ముల్లావీధి, తొట్టివీధి, పాతపేట, ఖతీబ్ వీధి, పాతహల్ వీధి ప్రాంతాల్లో పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు వెంకటేష్, బికారి, వైసిపి నాయకులు ఆదినారాయణ, నాగేంద్ర, అంజి, సుబ్బరాయుడు పాల్గొన్నారు.
పులివెందుల రూరల్ : పట్టణంలోని శ్రీ వీర నారాయణ స్వామి అంధుల ఆశ్రమంలో వైసిపి నాయకులు దంతలూరు కృష్ణ జన్మదినం పురస్కరించుకొని సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని కొర్రపాటి నవీన్, చిక్కని హరికుమార్, రామాంజనేయరెడ్డి, మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. పురపాలక వైస్ చైర్మన్ హఫీజ్ ఆధ్వర్యంలో జన్మదిన సందర్భంగా కేకులు కట్ చేని, యువకులు రక్త నిధి కేంద్రంలో రక్తదానం చేశారు. కార్యక్రమంలో బాబా పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న విఆర్ఒ రాఘవేంద్రరెడ్డి

'పది' పరీక్ష కేంద్రంలో డిఇఒ తనిఖీ

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని లక్ష్మీపేట పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని సోమవారం డిఇఒ రాఘవరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఏర్పాట్లు కల్పించాలని సిబ్బందికి సూచించారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరుగుతున్నాయన్నారు. ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకుంటున్నామని సూచించారు. ఎంఇఒ రవిశంకర్ మాట్లాడుతూ 359 మంది విద్యార్థులకుగానూ 100శాతం హజరైనట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎవరూ లేకుండా ఎస్ఐ కెసి రాజు భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వైసిపి స్టిక్కర్ పార్టీ : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

వైసిపి స్టిక్కర్ పార్టీగా మారిపోయిందని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి విమర్శించారు. స్థానికంగా సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగనన్న అని ఇంటింటికీ తిరిగి స్టిక్కర్స్ అంటించడం హాస్యాస్పదమన్నారు. జగన్ పాలనలో వ్యవసాయం గిట్టుబాటు కాక రైతులు రగిలి పోతున్నట్లు చెప్పారు. నిత్యావసర వస్తువుల ధరలు అందుబాటులో లేక మహిళలు మాడి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీలకు నిధులు లేకపోవడంతో సర్పంచులు సలసల కాగి పోతుండగా, మందు బాబులు మండి పోతున్నారని అన్నారు. ప్రజల ధన, మాన, ప్రాణాలకు వైసిపి పాలనలో రక్షణ కరువైందని ఆరోపించారు. ఈ దరిద్రం పాలన ఎప్పుడు పోతుందోనని ప్రజలు ఎదురు చూస్తున్నట్లు ఆయన వివరించారు. జగనే మా దరిద్రం – జగనే మా శని అని స్టిక్కర్స్ అతికిస్తే సమంజసంగా ఉంటుందని తులసిరెడ్డి పేర్కొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాల పంపిణీ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

విభిన్నప్రతిభావంతులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎప్పటికీ అండగా ఉంటుందని పురపాలక ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, పురపాలక చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం చిన్న రూముల రోడ్డులో ఉన్న భవిత కేంద్రంలో సమగ్ర శిక్ష, సహిత విద్యా విభాగం ఆధ్వర్యంలో నడవలేని విభిన్న ప్రతిభావంతులైన చిన్నారులకు ట్రై సైకిల్స్, వీల్ చైర్లు, సిపి చైర్లు, రోలేటర్లు అందజేశారు. ముఖ్యఅతిథులుగా వారు హాజరయ్యారు. కార్యక్రమంలో గంగాధర్‌రెడ్డి, విభిన్నప్రతిభావంతుల నెట్‌వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

చిన్నారుల మృతదేహాలకు నివాళులు

ప్రజాశక్తి - వేంపల్లె

అలవలపాడు గ్రామంలోని జిఎన్ఎస్ఎస్ కాలువలో ఈత కోసం వెళ్లి మృతి చెందిన చిన్నారుల మృతదేహాలను పలు పార్టీల నాయకులు సోమవారం సందర్శించి నివాళులర్పించారు. పోస్టుమార్టం అనంతరం అలవలపాడు ఎస్‌సి కాలనీకి సాయి తేజశ్రీ, సుశాంత్ మృతదేహాలను తరలించారు. మాజీ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ సతీష్‌కుమార్‌రెడ్డి, టూరిజం శాఖ డైరెక్టర్ బెల్లం ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి సందర్శించారు. జరిగిన సంఘటనపై చిన్నారుల కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. నీటి సంపులో పడి ప్రమాదవశాత్తూ మృతి చెందిన కమలాపురానికి చెందిన టిడిపి నేత నర్సింహ మృతదేహాన్ని కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి సతీమణి ఉమాదేవి, టిడిపి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, గొటూరు నాగభూషణం సం దర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు అన్నారెడ్డి బాలస్వామిరెడ్డి, తిప్పారెడ్డి, నాయకులు ఉన్నారు.

క్రైం కార్నర్

భూ వివాదంపై అన్నదమ్ముల ఘర్షణ

ప్రజాశక్తి - వల్లూరు

మండలంలోని గోటూరు గ్రామంలో సోమవారం భూ వివాదంపై అన్నదమ్ముల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘర్షణలో పుల్లావుల పెద్ద సుబ్బరాయుడు తలకు బలమైన గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన మేరకు.. అన్నదమ్ములు పొలం విషయమై గతంలో కూడా ఘర్షణ పడ్డారన్నారు. సోమవారం ఉదయం సుబ్బారాయుడు పొలానికి వెళ్తున్న సమయంలో సోదరుడు లక్ష్మయ్య ఈత కొడవలితో దాడి చేశారని, తలకు బలమైన గాయాలు తగిలాయని పోలీసులు తెలిపారు. గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం కడప హిమాలయ హాస్పిటల్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ విష్ణువర్ధన్ మాట్లాడుతూ బంధువులు వివరాల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

గాయపడిన పెద్ద సుబ్బరాయుడు

హత్య కేసులో 8 మంది అరెస్టు

ప్రజాశక్తి - వల్లూరు

ఈనెల 7న కమలాపురంలో హత్యకు గురైన శంకర్‌రెడ్డి కేసులో 8 మంది నిందితులను అరెస్టు చేసినట్లు డిఎస్‌పి వెంకట శివారెడ్డి తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిందితుడి కుమార్తెను శంకర్‌రెడ్డి కుమారుడు ప్రేమ వివాహం చేసుకున్నాడనే కారణం వల్లే రామసుబ్బారెడ్డి కక్షతో శంకర్‌రెడ్డిని హత్య చేశాడని నేరాన్ని అంగీకరించాడని తెలిపారు. రామ సుబ్బారెడ్డితోపాటు మరో ఏడుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్‌పి తెలిపారు. సమావేశంలో సిఐ సత్యబాబు, ఎస్ఐ చిన్న పెద్దయ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

మాట్లాడుతున్న డిఎస్‌పి వెంకటశివారెడ్డి